డా॥ రాళ్లబండి కవితా ప్రసాద్

# ఇది కవిసమయం



# ఇది కవిసమయం

## (కవిత్వం)

రచన :

**డా॥ రాళ్లబండి కవితాప్రసాద్**



**కిన్నెర పబ్లికేషన్స్**
2-2-647/153,
సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీ, హైదరాబాద్ - 500 013.
ఫోన్ : 040-27426666

'ఇది కవిసమయం' (కవిత్వం) * రచన : డా॥ రాళ్లబండి కవితాప్రసాద్ * ప్రథమ ముద్రణ మే, 2012 ; * ప్రతులు : 500 * పేజీలు 212 * వెల : రూ. 150/- * కవర్‌పేజి ఫొటో: డాక్టర్ ఎస్. రామమోహన్ గారి సౌజన్యం.

ప్రతులకు : © డా. రాళ్లబండి కవితాప్రసాద్, ఫ్లాట్ నెం.203, టింబు ఎన్‌క్లేవ్, మోతీనగర్ - ఎర్రగడ్డ, హైదరాబాద్-500 018. ఆం.ప్ర. ఫోన్ : 040-23835748, 9949492626 E-mail : kavithaprasadrv@ yahoo.com

నవోదయ బుక్‌హౌస్, కాచిగూడ హైదరాబాద్, విశాలాంధ్ర బుక్‌హౌస్ మరియు అన్ని పుస్తక విక్రయ కేంద్రాలు

డిటిపి : సమంత గ్రాఫిక్స్, ఎస్.ఆర్.టి.8, జవహర్‌నగర్, హైదరాబాదు - 500 020. ఫోన్ : 27670198

ఆకాశంలోకి
ఒక సరళరేఖ గీశాను
అది ఒక్క నక్షత్రాన్నీ తాకలేదు
ఆకాశంలోకి
ఒక వృత్తాన్ని విసిరాను
ఏ తారా దాన్ని తప్పించుకోలేదు
అర్థమైంది!
జీవితం సరళరేఖ కాదు
ఒక మహావృత్తం ....



# కిన్నెరవాణి

ఇది 'కిన్నెర' 84వ ప్రచురణ. గత 34 ఏళ్లకు పైగా సాహిత్య, సంగీత, నృత్య కార్యక్రమాల నిర్వహణలో 'కిన్నెర' తనదైన రాశిని, వాసిని పెంచుకుంటూ వస్తుంది. భారతీయ సంప్రదాయ సాంస్కృతిక వైభవానికి పునరుజ్జీవనం కల్పించడానికి యథాశక్తి కృషి చేస్తూవస్తుంది.

ప్రస్తుతం మీ చేతుల్లోకి **'ఇది కవిసమయం'** ప్రవేశించింది. కృతికర్త డా॥ రాళ్లబండి కవితాప్రసాద్ గారు. అగ్రశ్రేణి అష్టావధాన, శతావధాన, ద్విశతావధాన శేఖరులు. సంప్రదాయ కవిత్వంలో విద్వత్కవిగా సుప్రసిద్ధులు. అనేక కావ్య, నృత్యరూపకాల కర్త. ఆధునిక కవిత్వంలోనూ సమర్థమైన కవి. ప్రాచీన, అర్వాచీన సాహిత్యాల సమర్థసమ్మేళనం డా॥ కవితాప్రసాద్ గారు.

గత సంవత్సరం కవితాప్రసాద్ గారు రచించిన **"ఒంటరిపూల బుట్ట"** సచిత్ర కవిత్వ సంపుటి, **"అగ్నిహంస"** కవితా సంపుటిని కిన్నెర ప్రచురించింది. ఈ రెండు తెలుగు సాహిత్యరంగంలో అద్భుతమైన కవిత్వ పరిమళాలు వెదజల్లాయి. ఎందరో అభిమానుల్ని ఈ కవితా సంపుటులు సంతరించుకున్నాయి. ఒంటరిపూలబుట్ట గ్రంథం హిందీ, సంస్కృతం, ఇంగ్లీషు భాషల్లో కూడా అనువదించబడింది. సంస్కృతానువాదం ప్రచురితమైంది కూడా. ఈ గ్రంథాలు ప్రచురించినందుకు కిన్నెర గర్విస్తోంది.

డా॥ కవితాప్రసాద్ గారి **'ఇది కవిసమయం'** 365 లఘు కవితల సమాహారం. ఇది 'ఒంటరిపూలబుట్ట' తరహాలోనే సాగినా మరింత ఆర్ద్రంగా, సాంద్రంగా, కవిత్వం పరిమళించింది. ఇది ఒక సిద్ధకవిత్వ సంప్రదాయం.

ఒక పరిణత కవి ప్రకృతితో, సామాజిక సంవేదనలతో మమైక్యమై మనసు భాషతో తన హృదయఘోషను సంక్షిప్తంగా కవితాత్మతో వెలువరించిన కావ్యమిది. కవితాప్రసాద్ గారి పద్యం ఎంత పొగరుగా, బిగువుగా ఉంటుందో, వచనకవిత్వం అంత గంభీరంగా, పదచిత్రాలతో, చమత్కారాలతో, ఆధునిక కాలానికి అద్దం పట్టే భావాలతో సాగుతుంది.

కవికి కవితాశక్తి, సత్కవిత్వయుక్తి ఉండాలే గాని పద్యమైనా, వచన కవిత్వమైనా, పాటైనా, గేయమైనా, ఏరూపమైనా సమస్య కాదు. ఆ రచన పాఠకునికి సూటిగా చేరుతుంది –

**"ఇది కవిసమయం"** తెలుగు లఘు కవిత్వ సంపుటాల్లో ఒక అనర్ఘరత్నంలా నిలుస్తుందని **'కిన్నెర'** నమ్మకం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఉన్నతాధికారిగా సంక్షేమశాఖలలోను, సాంస్కృతిక శాఖలోను, తిరుమల తిరుపతి దేవస్థానంలోను ఎన్నో ఉన్నతోద్యోగాలు నిర్వహిస్తూనే నిరంతరం సాహిత్య సృష్టి చేయడం కవితాప్రసాద్ గారి ప్రత్యేకత.

'ఇది కవిసమయం' అనే రసవత్కవితా సంపుటిని ప్రచురించే అవకాశం **'కిన్నెర పబ్లికేషన్స్'**కు కల్పించిన డా॥ రాళ్లబండి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు సమర్పిస్తున్నాం.

భవదీయులు

| | |
|---|---|
| **రొద్దం ప్రభాకరరావు**,ఐపిఎస్ (రి.) | **మద్దాళి రఘురాం** |
| అధ్యక్షులు | కార్యదర్శి |
| కిన్నెర పబ్లికేషన్స్ | కిన్నెర పబ్లికేషన్స్ |

# 1

**మ**నస్సులోంచి
మబ్బుల్లోకి ఎగిరిపోతున్నాయ్ రాగాలు
స్వరపరచిన
పిట్టల వరుసల్లా ...

# 2

**కా**లంగద్ద నీడ
వెంటాడుతోంది
దాక్కుందామని
మృత్యుగుహలోకి దూరాను !





# 3

**ఆ**కాశం
'ప్రామిసరీ నోటు'
దేవుడి వేలిముద్ర
– చందమామ –

# 4

**నే**నెప్పుడూ
అద్దంలో
బాల్యాన్ని,
స్వప్నంలో యవ్వనాన్ని,
అనుభవిస్తుంటాను !
కానీ, అందరి కళ్లకూ నాలో
వార్ధక్యమే కనిపిస్తోంది –

## 5

**ప**దాల దేశంలో
పాటలన్నీ నదులే -
ఆశయాల పీఠభూముల్లో
ఆలోచనలన్నీ శిఖరాలే -
జీవితాల అరణ్యంలో
చెట్లన్నీ అనుభవాలే
అనుభూతుల కొమ్మల్లో
పూలన్నీ పద్యాలే -

## 6

**ఆ**లోచన ఎక్కడ ఆగి
అక్షరంగా మారుతుందో -
అక్షరం ఎక్కడ మోగి
ఆలోచనై సాగుతుందో -
ఆ సరిహద్దు రేఖమీద
మనస్సును వెలిగిస్తున్నాను
వాహ్- !
వెలుతురంతా
కవిత్వమే -





## 7

**నీ** చూపుల చెట్టుకు
రెండు కొమ్మలు,
నీ మాటల నటనకు
రెండు వేదికలు,
ఒకటి
నా హృదయం!
రెండు
నీ అనుభవం!

## 8

**క**విత్వం రాసి
కుర్చీలోంచి లేచాను
వెనక్కు చూస్తే
చెక్క కుర్చీకి
చిగుళ్ళు మొలిచాయి ...

## 9

**కా**లం రగులుతున్న పొగ,
జీవితం
రాలిపడ్డ బూడిద !

## 10

**ను**వ్వు అందంగా ఉన్నావ్
ఎంత అందంగా ఉన్నావంటే
నాకు అక్కరలేనంతగా
బాగున్నావ్ –





## 12

**మ**ధుశాల కిటికీలోంచి
పారిపోయిన తాగుబోతుల్లా
ఆకాశంలో నక్షత్రాలు!
వాళ్లనిట్లూర్చిన శూన్యంలా
అంతరిక్షం ...!!

## 13

**చి**వరిమాట
వినేందుకు
స్నేహితులెవరూలేరు –
ఎందుకంటే,
మొదటిమాట
వినగానే
వాళ్లంతా శత్రువులయ్యారు –

# 14

**ఆ**కాశంలో
పాటల్ని మోసుకెళుతున్న
పక్షులు,
గాలిలో
పరిమళాలు దాచుకుంటున్న
పూలు,
అగ్నిలో
మనసుల్ని కాల్చుకుంటున్న
తనువులు,
నీటిలో
కాలాన్ని కలుపుకుంటున్న
ఉషస్సులు,
నేలలో
దేహాల్ని నిలుపుకుంటున్న
వయస్సులు,
వెరసి – ఇదో పంచభూతాలయం !





# 15

**అ**న్ని న్యాయస్థానాల్లో
గెలిచిన వాడు,
భార్య కళ్లతో
వాదించలేక
ఓడిపోయ్యాడు !

# 16

**హృ**దయాన్ని
తాకట్టులో పోగొట్టుకున్న
వాడికి,
మెలకువ ఒక మధుపాత్ర,
స్వప్నం ఒక రసయాత్ర!

## 17

**భ**ద్రతకోసం వెదికేవాడు
భయానికి దగ్గరగా ఉన్నట్లు,
సంతోషాన్ని అన్వేషించేవాడు
దుఃఖానికి చేరువగా ఉన్నట్లు,
ప్రేమను ఆశించేవాడు
బాల్యం దగ్గరే ఆగినట్లు,
ఏకాంతంలో ఉండేవాడు
తనలో తాను దాక్కున్నట్లు,
కాలాన్ని లెక్కించేవాడు
మృత్యువు కౌగిలిలో ఉన్నట్లు,
మనిషిని ప్రేమించేవాడు
దేవుడి లోగిలిలో ఉన్నట్లు – !





## 18

**ఊ**హ ఒక ఆనంద భ్రాంతి,
అక్షరమొక ఆశ్చర్య కిరణం,
సహృదయుడొక అద్దం,
కవిత్వం
నీ మీదికి వాలిపోయే ప్రతిబింబం

## 20

**ని**రాశల గుటకల చప్పుడు నిశ్శబ్దం,
అంతరాంతర మనస్సభల్లో
ఆత్మ చేసే ఉపన్యాసం నిశ్శబ్దం!
ఎవరికీ వినపడని భావం నిశ్శబ్దం!
ఏ ద్రవ్యమూ నింపని శూన్యం నిశ్శబ్దం!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=837**

* * *

**Read other books of Dr. Rallabandi Kavita Prasad @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=120**